# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 345 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 11 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## త్రివర్ణ పతాకం మనకు నిరంతర ప్రేరణ శక్తి

### హర్ ఘర్ తిరంగాలో ఉత్సాహంగా పాల్గొనాలి
### ప్రజలకు ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నమస్తే ఉదయం)**

మన జాతీయ పతాకం దేశానికి గర్వకారణమని, 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని అన్నారు. త్రివర్ణ పతాకం మనకు నిరంతర ప్రేరణ శక్తి అని పేర్కొన్నారు. ఏటా స్వాతంత్య దినోత్సవం నాడు కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని 2022 నుంచి ప్రభుత్వం 'హర్ ఘర్ తిరంగా' నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈసారీ జాతీయ జెండాను ఎగురవేసి.. వికసిత భారత్‌కు మన ఉమ్మడి కట్టుబాటును చాటుదామని మోదీ కోరారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నవారు కనబరిచిన ధైర్యసాహసాలు భారతీయుల్లో ప్రతి ఒక్కరికీ ఎప్పటికీ గుర్తుండిపోతాయని మోదీ కొనియాడారు. 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీ నేతృత్వంలో మొదలైన ఉద్యమం మన దేశ స్వాతంత్య పోరాటానికి నిర్ణయాత్మక ప్రేరణను ఇచ్చిందని గుర్తు చేసుకున్నారు. ఇదిలావుంటే తమ రాష్ట్రంలో వందేమాతర గీతాన్ని పూర్తిగా పాడబోమని కేరళ ఆరోగ్యశాఖ మంత్రి కె.మురళీధరన్, కాంగ్రెస్ ఎంపీ రాజ్‌మోహన్ ఉన్నిథాన్ స్పష్టం చేశారు. గతంలో మాదిరిగానే గీతంలోని మొదటి రెండు చరణాలనే పాడతామని తెలిపారు.

# కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు

## మన కీర్తిపతాకను రెపరెపలాడించారు

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నమస్తే ఉదయం)**

దేశ కీర్తిపతాకను అంతర్జాతీయ స్థాయిలో నిలిపిన క్రీడాకారులను ప్రధాని మోడీ అభినందించారు. మీ గెలుపు...మీకే కాదు..దేశానికి గర్వకారణమని వారిని ప్రశంసించారు. భారత బాక్సర్ లవ్లీనాపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. కామన్వెల్త్ గేమ్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లు ఆదివారం ప్రధానిని కలిసిన సంగతి తెలిసిందే. వారితో సరదాగా మాట్లాడిన మోదీ అథ్లెట్లకు లడ్డూలు తినిపించారు. ఈ సందర్భంగా బాక్సర్ లవ్లీనా.. గ్లాస్గోలో చేసిన పనిని ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. ఆ రెస్టరెంట్‌లో ఏం జరిగిందని మో ప్రశ్నించగా...అదేమీ చిన్న విషయం కాదని.. దేశమంతా సుదీర్ఘకాలం గుర్తు పెట్టుకుంటుందని ల్వ్లీనా తెలిపారు. కామన్వెల్త్ గేమ్స్‌లో ..మిగతా 2లో




## వర్షాల కోసం సతీసమేతంగా

# సీఎం వరుణ యాగం



### తెలంగాణలో వర్షాల కోసం ప్రభుత్వం మహా వరుణ యాగం
### నాగార్జున సాగర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతుల పూజలు
### ఎల్ నినో ప్రభావం, తగ్గిన జలమట్టాల నేపథ్యంలో ప్రత్యేక క్రతువు
### యాదగిరిగుట్ట పండితుల ఆధ్వర్యంలో 11 హోమగుండాలతో యాగం



**నాగార్జున సాగర్ ఆగస్టు 10 (నమస్తే ఉదయం)**

రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, జలాశయాలు జలకళను సంతరించుకోవాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం సోమవారం 'మహా వరుణ యాగం' నిర్వహిం చింది. నాగార్జున సాగర్ సమీపంలోని కృష్ణా తీరంలో ఉన్న విజయ విహార్ వేదికగా ఈ క్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. యాగం ముగింపు సందర్భంగా నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ ఏడాది రుతుపవనాలు బలహీనంగా ఉండటం, ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ ..మిగతా 2లో



2లో..

# పొంగులేటి వర్సెస్ కౌశిక్ రెడ్డి

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో రగడ

- హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో ఉద్రిక్తత
- మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్‌తో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వాగ్వాదం
- గత ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో వేదికపైనే అభ్యంతరం తెలిపిన ఎమ్మెల్యే
- ప్రభుత్వ వేదికపై రాజకీయాలు వద్దంటూ మంత్రులకు హితవు
- ఇరువర్గాల నినాదాలతో జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దిన పోలీసులు

# పన్నుల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

- యూపీఐ ఛార్జీలపై నిర్మలా సీతారామన్ కీలక ప్రకటన
- పన్నుల సవరణ బిల్లు 2026కు పార్లమెంట్ ఆమోదం
- యూపీఐ లావాదేవీలపై వినియోగదారులకు ఛార్జీలు లేవని నిర్మలా సీతారామన్ స్పష్టీకరణ
- మర్చంట్ డిస్కౌంట్ రేట్‌పై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదన్న కేంద్రం
- భవిష్యత్తులో ఛార్జీలు వచ్చినా వ్యాపారులకే, అదీ పెద్ద లావాదేవీలకే వర్తింపు
- రోజువారీ కొనుగోళ్లు 90 శాతం ఉచితంగానే కొనసాగుతాయని వెల్లడి



**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నమస్తే ఉదయం**


యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై వినియోగదారులకు ఎటువంటి ఛార్జీలు లేదా పన్నులు విధించే ఉద్దేశం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం పార్లమెంటులో స్పష్టం చేశారు. పన్నుల, ఇతర చట్టాల (సవరణ) బిల్లు 2026కు పార్లమెంట్ ఆమోదం తెలిపిన సందర్భంగా ఆమె ఈ కీలక ప్రకటన చేశారు. గత వారం లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లును, సోమవారం రాజ్యసభ సైతం మూజువాణి ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టంలోని సెక్షన్ 10ఏకు చేసిన సవరణ కేవలం వెసులుబాటు కల్పించే నిబంధన మాత్రమేనని వివరించారు. ఈ సవరణ ద్వారా యూపీఐ వినియోగ దారులపై ఎటువంటి లావాదేవీ ఛార్జీలు లేదా పన్నులు విధించడం లేదని ఆమె సభకు విస్పష్టంగా తెలిపారు. మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధింపుపై వెలువడుతున్న ఊహాగానాలపై కూడా ఆమె ..మిగతా 2లో

## కొలంబియాను కుదిపేసిన

# భారీ భూకంపం

## 69 మంది మృతి

### పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో భారీ భూకంపం




2లో..

## వాగులో కొట్టుకుపోయిన వ్యాన్



### 9 మంది జలసమాధి
### మధ్యప్రదేశ్‌లో విషాదం



## పాలమూరు ప్రాజెక్టుకు

# జాతీయ హోదా ఇవ్వలేం

- కృష్ణా జలాలపై క్లియరెన్సులు, ట్రిబ్యునల్ పరిధిలోని అంశాలు తేలితే తప్ప హోదాపై నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదన్న కేంద్రం
- రాజ్యసభలో రేణుకాచౌదరి ప్రశ్నకు కేంద్రం సమాధానం

2లో..

# కామన్‌వెల్త్ క్రీడాకారులకు ప్రధాని మోడీ అభినందనలు



**మొదటి పేజీ తరువాయి...**

మంచి ప్రదర్శన చేశాం. అది చివరి రోజు. చాలా సంతోషంగా గడపాల్సిన సందర్భం. అందుకోసం ఓ రెస్టరంట్‌కు వెళ్లాం. అయితే, మన మ్యాప్ సరిగా లేదని అనిపించింది. ఇదే విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లా. మార్పులు చేస్తామని చెప్పారు. సంబరాలు చేసుకుంటున్న సమయంలో మీరు మ్యాప్ ప్రాముఖ్యతను గుర్తించడం నిజంగా అభినందనీయం అని మోడీ అన్నారు.. ఆ వీడియో సాధారణమైంది కాదు. దేశ ప్రజలు సుదీర్ఘకాలం గుర్తుంచుకుంటారన్నారు. అసలేం జరిగిందంటే...గ్లాస్గోలోని ఓ రెస్టరెంట్‌కు లవ్లీనా తోపాటు కొందరు భారత అథ్లెట్లు డిన్నర్‌కు వెళ్లారు. అక్కడ ఉన్న హ్యాండ్ టవల్స్ పై భారత్ మ్యాప్ అసంపూర్తిగా ఉండటం లవ్లీనా గమనించింది. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కశ్మీర్ పూర్తి భూభాగాలను ఆ చిత్రపటంలో చూపించకపోవడంతో సోషల్ మీడియా వేదికగా లవ్లీనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత రెస్టరంట్ క్షమాపణలు చెబుతూ ఓ ప్రకటనను జారీ చేసింది. అయితే, ఇది కావాలనే చేసిందని.. పొరపాటు కాదని అభిమానులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మరో బాక్సర్ నరేంద్ర బేర్వాల్ గతంలో తనకు పాక్ బాక్సర్‌తో ఎదురైన అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. 'పాకిస్థాన్ గురించి ఏ మాట్లాడినా నాకొక స్టోరీ గుర్తుకొస్తుంది సర్. అది 2015 మిలిటరీ గేమ్స్. నా ఫస్ట్ ఫైట్ పాకిస్థాన్ బాక్సర్‌తోనే. అప్పుడు ఉన్నతాధికారులు, సహచరులు ఒకటే చెప్పేవారు. పాక్ బాక్సర్ చేతిలో మాత్రం ఓడిపోవద్దని అనేవారు. ఆ మ్యాచ్‌లో వరుసగా రెండు రౌండ్లలో నేనే గెలిచా. మీరు 2014లో ప్రధానిగా వచ్చారు. మా ఆర్మీ కోచ్ పేరు కూడా నరేందర్ రాణా. దానిని ఉద్దేశిస్తూ సదరు పాక్ బాక్సర్ 'బ్రదర్ నీతో ఓ విషయం చెప్పాలను కుంటున్నా' అని అన్నాడు. సరే చెప్పు అని బదులిచ్చా. 'నీ పేరు నరేందర్. మా కోచ్ పేరు నరేందర్. మీ ప్రధాని నరేంద్ర. నాకు ఇప్పట్నుంచి ఈ పేరు అంటేనే ఇష్టం ఉండదు ఇక' అని అన్నాడు' అని బాక్సర్ చెప్పాడు. ఆ మాటలకు ప్రధాని మోదీ గట్టిగా నవ్వేశారు.


# వర్షాల కోసం సతీసమేతంగా సీఎం వరుణ యాగం

**మొదటి పేజీ తరువాయి...**

యాగానికి శ్రీకారం చుట్టింది. ఉదయం నుంచి సాగిన ఈ క్రతువులో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు కూడా పాల్గొన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన 108 మంది రుత్విక్కులు, వేద పండితుల పర్యవేక్షణలో 11 హోమ గుండాలతో ఈ యాగాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.045 టీఎంసీలు కాగా, కేవలం 145.65 టీఎంసీల మేర మాత్రమే నీరు నిల్వ ఉంది. రిజర్వాయర్ గరిష్ఠ నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం ఇది



సుమారు 518 అడుగుల వద్దే కొనసాగుతోంది. గత ఏడాది ఇదే సమయానికి జలాశయం నిండుకుండలా ఉందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి, కృష్ణా, గోదావరి నదులు పరవళ్లు తొక్కాలని, చెరువులు నిండి అన్నదాతల పంటలు పచ్చగా ఉండాలన్న సంకల్పంతో ఈ యాగం నిర్వహించినట్లు ప్రభుత్వం అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.



## ఆల్విన్ కాలనీలో భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ఫలహార బండి ఊరేగింపు

**ఫలహార బండి ఊరేగింపు లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (నమస్తే ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ శ్రీ మహంకాళి బోనాల జాతర సందర్భంగా అల్విన్ కాలనీ ఫేస్2 కట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహిళ అధ్యకురాలు శ్రీదేవీ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్టాప్ నుండి శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం పాలహార బండి పోతారాజుల విన్యాసం, ఆల్విన్ సొసైటీ పెద్దలు కృష్ణరెడ్డి, సమ్మారెడ్డి, కొండారెడ్డి, స్వరాజ్యం, శ్రీనివాసరావుల ప్రోద్బలంతో ఉరేగిపు నిర్వహించడం అమ్మవారి దివ్యమైన ఆశిషులు ప్రజాలందరిపైన ఉండాలని ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి అమ్మవారి ఊరేగింపు దర్శన భాగ్యం కల్పించిన సొసైటీ సభ్యులకు ధన్యవాదాలు తెల్పుతూ వారి ఆదరణ ప్రేమ నాపై ఎల్లవేళలా ఇలాగే కొనసాగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గుట్ట సాయి స్వరూప్, బంగారి సాగర్, ఎల్లాగౌడ్, దాయనంద్, రాజుయాదవ్, నవీన్, దీరాజ్ తదితరులతోపాటు కాలనీ వాసులు భక్తులు పాల్గొన్నారు.

## వాగులో కొట్టుకుపోయిన వ్యాన్ 9 మంది జలసమాధి

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నమస్తే ఉదయం)**

మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో సోమవారం ఘోర విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ వ్యాన్ ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగులో కొట్టుకుపోవడంతో ముగ్గురు చిన్నారులు, ఇద్దరు మహిళలు సహా తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు సురక్షితంగా ఈది ఒడ్డుకు చేరుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, దేవస్ జిల్లా ధన్‌సద్ గ్రామానికి చెందిన 11 మంది ప్రయాణికులు ఓ వ్యాన్‌లో కడ్లవాడ్‌కు వెళుతున్నారు. పచోర్-సారంగ్‌పూర్ రహదారిపై పాడ్నా సమీపంలో ఉదయం 9:30 గంటల సమయంలో ఝిరి వాగు వద్దకు చేరుకున్నారు. భారీ వర్షాలకు వాగు ఉప్పొంగి రోడ్డుపై నుంచి ప్రవహిస్తోంది. వాగు దాటవద్దని స్థానిక గ్రామస్థులు, అధికారులు హెచ్చరించినా డ్రైవర్ వినిపించుకోలేదు. వ్యాన్‌ను ముందుకు నడపడంతో బలమైన నీటి ప్రవాహానికి అది కొట్టుకుపోయి క్షణాల్లో మునిగిపోయింది. సమాచారం అందుకున్న రాష్ట్ర విపత్తు స్పందన దళం ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో వ్యాన్‌ను బయటకు తీసింది. ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ ముఖేష్ సింగ్, మరో ప్రయాణికుడు హుకుమ్ సింగ్ ప్రాణాలతో బయటపడగా, వారిని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన చోట వంతెన నిర్మాణంలో ఉందని, దానిపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతోనే ఈ దుర్ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలుచోట్ల నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి.

## కొలంబియాను కుదిపేసిన భారీ భూకంపం

**పశ్చిమ కొలంబియాలో 7.4 తీవ్రతతో భారీ భూకంపం**

**ప్రకృతి విలయానికి 69 మందికి పైగా మృతి**

**వేలాది భవనాలు నేలమట్టం, ఆరు విమానాశ్రయాలు మూసివేత**

**బాధితులను ఆదుకుంటామని కొలంబియా అధ్యక్షుడి హామీ**


**శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు ముమ్మరం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నమస్తే ఉదయం)**

పశ్చిమ కొలంబియాలో సోమవారం సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. రిక్టర్ స్కేలుపై 7.4 తీవ్రతతో నమోదైన ఈ భూప్రకంపనల కారణంగా 69 మందికి పైగా మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. అనేక భవనాలు పేకమేడల్లా కూలిపోవడంతో శిథిలాల కింద ఇంకా చాలామంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం చోకో ప్రాంతంలోని శాన్ జోస్ డెల్ పల్మార్ పట్టణానికి సమీపంలో, భూమికి సుమారు 107 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. భూకంప తీవ్రతకు పెరీరా, కాలి, క్విబ్డో, మనీజల్స్ వంటి నగరాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్క పెరీరా నగరంలోనే 18 మంది మరణించినట్లు ఆ నగర మేయర్ మౌరిసియో సలాజర్ తెలిపారు. మనీజల్స్‌లోని చారిత్రక నియో-గోతిక్ కేథడ్రల్ టవర్ ఒకటి కూలిపోయింది. భూకంపం ప్రభావం పొరుగు దేశమైన ఈక్వెడార్‌లో కూడా కనిపించింది. భూకంపం కారణంగా పశ్చిమ కొలంబియాలోని పెరీరా, మనీజల్స్, క్విబ్డో సహా ఆరు విమానాశ్రయాలు దెబ్బతిన్నాయి. దీంతో అధికారులు విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేశారు. అనేక ప్రాంతాల్లో విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు స్తంభించాయి. రాజధాని బొగోటాలోని ప్రజలు ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోతున్నారు.

**రంగంలోకి దిగిన ప్రభుత్వం**

కొలంబియా నూతన అధ్యక్షుడు అబెల్లార్డో డి లా ఎస్ప్రియెల్లా వెంటనే సహాయక చర్యలను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ విపత్తు నిర్వహణ విభాగంలో యూనిఫైడ్ కమాండ్ పోస్ట్‌ను ఏర్పాటు చేసి, నష్టాన్ని అంచనా వేయాలని, బాధితులకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. తాను స్వయంగా భూకంప ప్రభావిత ప్రాంతమైన పెరీరాలో పర్యటించి, ప్రభుత్వ సహాయక చర్యలను సమీక్షిస్తానని ఎక్స్ వేదికగా తెలిపారు. "ఈ కష్టకాలంలో ఉన్న కొలంబియా ప్రజలకు నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఒంటరి కాదు. ప్రభుత్వం మీకు అండగా ఉంది. ప్రభావిత ప్రాంతాల పునర్నిర్మాణానికి అవసరమైన ప్రతి చర్యా తీసుకుంటాం" అని అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. కొలంబియాలో సాధారణంగా చిన్నపాటి భూప్రకంపనలు సంభవిస్తున్నప్పటికీ, 6.0 కంటే ఎక్కువ తీవ్రతతో భూకంపాలు రావడం అరుదు.





## పొంగులేటి వర్సెస్ కౌశిక్ రెడ్డి

**హన్మకొండ ఆగస్టు 10 (నమస్తే ఉదయం)**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలో సోమవారం నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. మంత్రుల ప్రసంగాలపై స్థానిక హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరుపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవంతో పాటు, లబ్ధిదారులకు పట్టాల పంపిణీ నిమిత్తం రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వం పనులను అసంపూర్తిగా వదిలేసిందని, రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను పూర్తి చేసి, లబ్ధిదారులకు ఇళ్లను అందిస్తోందని వారు పేర్కొన్నారు. మంత్రుల వ్యాఖ్యలపై అదే వేదికపై ఉన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఈ ఇళ్లను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమని, మంత్రులు వాస్తవ విరుద్ధమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "అబద్ధాలు చెప్పవద్దు.. కేవలం నిజాలే మాట్లాడండి. ఇది రాజకీయాలు చేసే వేదిక కాదు, ప్రజలకు వాస్తవాలను వివరించాల్సిన చోటు" అని ఆయన పేర్కొన్నారు. అధికారిక ప్రభుత్వ కార్యక్రమంలో రాజకీయ విమర్శలు చేయడం సరికాదని మంత్రులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తలు, మద్దతుదారులు పరస్పరం నినాదాలు చేసుకోవడంతో అక్కడ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలీసులు వెంటనే జోక్యం చేసుకుని, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలను అక్కడి నుంచి పంపించి వేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## పన్నుల బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

**మొదటి పేజీ తరువాయి...**

స్పష్టతనిచ్చారు. పార్లమెంట్ ఆమోదం అనంతరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) స్టీరింగ్ కమిటీ దీనిపై తుది నిర్ణయం తీసుకుంటుందని, ప్రస్తుతం ఎటువంటి ఎండీఆర్ ఫ్రేమ్‌వర్క్‌ను ఖరారు చేయలేదని వెల్లడించారు. భవిష్యత్తులో ఒకవేళ ఎండీఆర్‌ను ప్రవేశపెట్టినా, అది కేవలం నిర్దిష్ట పరిమితికి మించిన అధిక విలువ గల వ్యాపార లావాదేవీలకు మాత్రమే వర్తిస్తుందని ఆర్థిక శాఖ గతంలోనే స్పష్టం చేసింది. పాలు, కూరగాయలు, కిరాణా వంటి 90 శాతానికి పైగా రోజువారీ కొనుగోళ్లు వ్యాపారులకు కూడా ఉచితంగానే అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. 2016లో ప్రారంభమైన యూపీఐ, 2020 జనవరి నుంచి ఉచిత సేవలను అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద రియల్-టైమ్ చెల్లింపు వ్యవస్థగా అవతరించింది.

## పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేం

**న్యూఢిల్లీ, ఆగస్టు 10 (నమస్తే ఉదయం)**

కేంద్రంలోని మోడీ సర్కార్ తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపింది. తెలంగాణ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టకు జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పింది. ఆ ప్రాజెక్టకు జాతీయ హోదా ఇచ్చే ప్రతిపాదన ప్రస్తుతం తమ పరిశీలనలో లేదని తేల్చిచెప్పింది. ప్రాజెక్టు టెక్నో ఎకనామిక అప్రైజల్‌ను ప్రస్తుతం చేపట్టలేమని.. కృష్ణా జలాల వినియోగం, అంతర్రాష్ట్ర అంశాలు ట్రెబ్యునల్ పరిధిలో ఉందని స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో రావాలంటూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట డీపీఆర్‌ను కేంద్రం తిరిగిన వెనక్కి



పంపింది. ప్రాజెక్టుకు కేంద్ర సాయం విషయంలోనూ తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. ప్రస్తుతం జరుగుతోన్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి రాజ్యసభలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట జాతీయ హోదా గురించి ప్రశ్నించారు. ఈ క్రమంలో ఎంపీ రేణుకా చౌదరి ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టకు జాతీయ హోదా ఇచ్చే ప్రతిపాదన ప్రస్తుతం కేంద్రం పరిశీలనలో లేదని స్పష్టం చేశారు. కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ 2 పరిధిలో అంతర్రాష్ట్ర అంశాలు ఉండటంతో టెక్నో-ఎకనామిక్ అప్రైజల్ సాధ్యం కాదని, సమగ్ర ప్రణాళికతో డీపీఆర్‌ను మళ్లీ సమర్పించాలని సూచించారు. ప్రాజెక్టుకు సాయం విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. అంతేకాకుండా, ప్రాజెక్టుకు కేంద్ర నిధుల సాయం అందించే విషయంలోనూ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది. జాతీయ ప్రాజెక్టు హోదా అనేది ప్రధానంగా జాతీయ ప్రాధాన్యం, అంతర్రాష్ట్ర లేదా అంతర్జాతీయ జల వివాదాలు లేకపోవడం , గణనీయమైన సాగునీటి సామర్థ్యం ఆధారంగా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారమే ఇస్తామని కేంద్రం పునరుద్ఘాటించింది. కృష్ణా జలాలపై క్లియరెన్సులు, ట్రిబ్యునల్ పరిధిలోని అంశాలు తేలితే తప్ప ఈ ప్రాజెక్టు హోదాపై తదుపరి నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదని కేంద్రం తేల్చిచెప్పింది.

# రేషన్ 'బినామీ' రాజ్యం: పేదల బియ్యం.. పెద్దల జేబుల్లోకి!

**జోగులాంబ గద్వాల జిల్లాలో గాడితప్పిన ప్రజాపంపిణీ వ్యవస్థ**

**అధికారుల అండదండలతోనే ఈ పి ఓ ఎస్ లలో బినామీల వేలిముద్రలు?**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు10(నమస్తే ఉదయం)**



పేదవాడి ఆకలి తీర్చాల్సిన ఉచిత రేషన్ బియ్యం.. అక్రమార్కుల జేబులు నింపుతోంది. జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రజాపంపిణీ వ్యవస్థ (రాబా) పూర్తిగా పక్కదారి పట్టింది. పేరుకేమో ప్రభుత్వం కేటాయించిన అసలు డీలర్లు.. క్షేత్రస్థాయిలో మాత్రం అంతా బినామీల హవా! రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల అధికారుల ముక్కు కిందే ఈ దందా సాగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

**షాపులు ఒకరివి.. పెత్తనం మరొకరిది!**

జిల్లా వ్యాప్తంగా 333 చౌక ధరల దుకాణాలు ఉండగా, ఒక్క గద్వాల పట్టణంలోనే సుమారు 27 రేషన్ దుకాణాలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తొలగించిన డీలర్ల స్థానంలో నియమించిన ఇన్‌చార్జిలు లేదా అసలు డీలర్లు మాత్రమే పంపిణీ చేయాలి. కానీ గద్వాల పట్టణంలోని 29, 32, 37, 38, 44, 47 సంఖ్యలు కలిగిన దుకాణాల్లో అసలు డీలర్లకు, నిర్వహించే వ్యక్తులకు అసలు సంబంధమే లేదు! నిబంధనలకు విరుద్ధంగా బినామీలే షాపులు నడిపిస్తూ రేషన్ బియ్యాన్ని నల్లబజారుకు తరలిస్తున్నారు.

**తహసీల్దార్ ఆఫీసులోనే 'వ్యాపారం' దందా!**

అత్యంత గోప్యంగా ఉండాల్సిన వ్యాపారా మిషన్ కీలు, డీలర్ల వివరాలు బినామీల చేతికి ఎలా వచ్చాయనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. బినామీల వేలిముద్రలను ఏకంగా తహసీల్దార్ కార్యాలయాల్లోనే వ్యాపారా యంత్రాల్లో నమోదు చేస్తుండటం గమనార్హం. పౌరసరఫరాల శాఖ రికార్డుల్లోనూ బినామీల బ్యాంక్ ఖాతాలే దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే కమీషన్ నేరుగా వీళ్ల ఖాతాల్లోకే జమ అవుతోంది. డేటా ఎంట్రీ ఆపరేటర్ల నుంచి ఉన్నతాధికారుల వరకు బినామీలకు 'చుట్టాలు'గా మారిపోవడంతో ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేసేవారే లేకపోయారు.

**'తూతూమంత్రం' తనిఖీలు.. మామూళ్ల పండగ!**

పౌరసరఫరాల శాఖ అధికారుల తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయి. అధికారులొచ్చిన రోజు డీలర్ల వద్ద ఉన్న రేషన్ కార్డుల నంబర్లు రాసుకోవడం, కార్యదారితో మాట్లాడినట్లు ఒక నివేదిక రాసి, ఓ వేలిముద్ర తీసుకుని వెళ్లిపోవడం అలవాటుగా మారింది. ఈ 'మమ' అనిపించే తనిఖీల వెనుక ఒక్కో డీలర్ నుంచి స్థాయిని బట్టి రూ. 3,000 నుండి రూ. 5,000 వరకు మామూళ్లు ముడుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**జవాబుదారీ ఎవరు?**

పెద్ద ఎత్తున పేదల బియ్యం పక్కదారి పడుతున్నా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు నోరు మెదపకపోవడం వెనుక అసలు రహస్యమేమిటి? ప్రజాధనం దారిమళ్లుతుంటే బాధ్యత వహించేది ఎవరు?

తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, గద్వాల జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలపై సమగ్ర విచారణ కమిటీ వేయాలని, బినామీల వ్యాపారా నమోదును రద్దు చేసి, అక్రమాలకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## తిరుగుబాటు పోరాటాల ద్వారానే పెట్టుబడిదారుల మెడలు వంచాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు10(నమస్తే ఉదయం)**

యూనియన్ గవర్నమెంట్ తీసుకు వస్తున్న కార్మిక రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు పోరాటాల ద్వారా పెట్టుబడిదారుల మెడలు వంచాలని కార్మిక ,రైతు సంఘాల నాయకులు అన్నారు. దేశ వ్యాప్త జైల్ భరో కార్యక్రమంలో భాగంగా సోమవారం గద్వాల్ లోని పాత బస్టాండ్ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత దేశం లోని కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు దాసోహం చేయడానికి కోరలు లేని కార్మిక చట్టాలు తెచ్చి నవ భారతాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. కార్మిక చట్టాలు అమలు అయితే దేశంలో ఆకలి,పేదరికం,నిరుద్యోగం పెరుగుతాయని దేశం ఆర్థిక సంక్షోభం లోకి నెట్టివేయబడుతుందని అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్న పెట్టుబడిదారుల మెడల వంచాలంటే ప్రతిఘటన,సమరశీల పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కాక తప్పదని అన్నారు.స్వావలంబన కలిగిన ఆర్థిక వ్యవస్థను విదేశాలపై ఆధారపడే ఆర్థిక వ్యవస్థగా మార్చి అంతర్జాతీయంగా దేశం పరువు తీశారని విమర్శించారుఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు తన వాటాను తగ్గించుకొని రాష్ట్రాలపై యూనియన్ గవర్నమెంట్ భారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మిక రైతాంగ వ్యవసాయ కూలీలకు చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు పోరాటాలు చేయడం ద్వారానే కార్మిక వర్గం తన సమస్యలను పరిష్కరించుకోగలదని పిలుపునిచ్చారు. జైల్ భరో కార్యక్రమానికి బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కుర్వ పల్లయ్య మద్దతు తెలిపారు.అనంతరం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి గోపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ,వీవీ నరసింహ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి నరసింహ,జి రాజు,తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఈదన్న,పి వై ఎల్ దానయ్య, అంగన్వాడి యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు,సలోమీ, ఏమెలమ్మ,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంజీవ రాజు,ఘట్టన్న, వసతి గృహ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి ఆనందరాజ్,ఐకేపీ వివో ఏ యూనియన్ జిల్లా కార్యదర్శి తిమ్మప్ప,తెలంగాణ రైతాంగసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కే సత్య రెడ్డి, ప్రజా ఫ్రంట్ సంకర ప్రభాకర్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు హలీం పాషా,పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సుభాన్, ఐఎఫ్టియు కోళ్ల హుస్సేన్,బహుజన రాజ్యసమితి వినోద్ కుమార్,రైతు కూలీ సంఘం ఎంకన్న, తెలంగాణ రైతన్న సమితి జిల్లా నాయకులు నాగరాజు, దేవదాసు, రామకృష్ణ,లాల్ స్వామి క్రిష్టన్న,రామన్న,కార్మికులు,రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు



## 33 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన గురు శిష్యులు

**ధరూర్ జడ్.పి.హెచ్.ఎస్‌లో భావోద్వేగాలతో 1993-94 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం**

**గద్వాల జిల్లా ప్రతినిధి(ధరూర్), ఆగస్టు 10 (నమస్తే ఉదయం)**

మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస పాఠశాలలో 33 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన గురు శిష్యులు పాఠశాల అంటే కేవలం చదువు నేర్చుకునే ప్రదేశం మాత్రమే కాదు.జీవితానికి పునాది వేసే గుడి. ఆ మాటను మరోసారి నిజం చేస్తూ ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలిలో 1993-94 బ్యాచ్ విద్యార్థులు ఈరోజు గెట్ టుగెదర్ నిర్వహించారు. 33 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత తమ గురువులను, సహవిద్యార్థులను చూడగానే పూర్వ విద్యార్థుల కళ్లల్లో ఆనంద భాష్పాలు తిరిగాయి. స్కూల్ బెల్, ప్రార్థన, క్లాస్ రూం, ఆటల మైదానం.. ప్రతి మూలలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను వెతుక్కుంటూ ఉద్వేగానికి గురయ్యారు.ఘనంగా స్వాగతంఉదయం నుండే పూర్వ విద్యార్థులు స్కూల్ కు చేరుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులకు పూలమాలలతో, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ప్రారంభమైంది.గురువులను గుర్తు చేసుకుంటూఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,విజయ్ బాబు , వెంకటరమణ, శ్రీనివాసరావు, లక్ష్మిరెడ్డి, గురురాజారావు పాల్గొన్నారు. వారు తమ బంగారు రోజులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. మీరు ఎక్కడ ఉన్నా మంచి పేరు తెచ్చుకోవాలి. మీ విజయాలే మాకు గర్వకారణం అని గురువులు చెప్పిన మాటలకు విద్యార్థులు కరతాళ ధ్వనులతో స్పందించారు.ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు నరేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల పాత్ర కీలకమని, వారు సహకరించాలని కోరారు.పాత జ్ఞాపకాల నెమరువేతకార్యక్రమంలో విద్యార్థులు తమ స్కూల్ రోజుల్లో జరిగిన సరదాలు, పరీక్షల టెన్షన్, స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు, గురువుల చివాట్లు అన్నీ పంచుకున్నారు. గత 33 సంవత్సరాలలో తాము సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లను కూడా ఒకరితో ఒకరు పంచుకున్నారు.ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ విజయానికి కారణం ఈ పాఠశాల, గురువులేనని కృతజ్ఞతలు తెలిపారు. తీర్మానాలుచివరగా పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయం చేస్తామని, ప్రతి ఏడాది ఇలాంటి సమావేశాలు నిర్వహించుకుంటామని తీర్మానించారు. పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్లు ఇవ్వడం, లైబ్రరీకి పుస్తకాలు అందించడం వంటి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.కార్యక్రమం చివర్లో అందరూ కలిసి సామూహిక ఫోటో దిగారు. మధ్యాహ్న భోజనాలతో కార్యక్రమం సంతోషంగా ముగిసింది.గురువు లేకుండా విద్య లేదు 33 ఏళ్ల తర్వాత తమ గురువుల పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్న క్షణాలు ప్రతి విద్యార్థికి మరిచిపోలేని అనుభూతిని మిగిల్చాయి.



## అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**పటాన్చెరులో ఘనంగా బోనాల పండుగ..**

**పటాన్ చెరు, ఆగస్టు 10 (నమస్తే ఉదయం):**

ఆషాఢ మాసం బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో గల అమ్మవారి దేవాలయాలు, గ్రామ దేవతల ఆలయాలను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆకాంక్షించారు.ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయా ఆలయాల నిర్వాహకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. పండుగ సందర్భంగా కాలనీల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.



## జూరాలకు తగ్గిన వరద మూసివేత

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు10(నమస్తే ఉదయం)**



మహారాష్ట్ర, కర్ణాటకలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాంలో నుంచి జూరాల డ్యాంకు వరద ఉధృతి క్రమంగా తగ్గుముఖం పట్టింది. దీంతో జూరాలకు వస్తున్న వరద ఉధృత్తిని దృష్టిలో పెట్టుకుని జూరాల గేట్లు మూసి వేసినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. సోమవారం ఉదయానికి 30,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. విద్యుదుత్పత్తి కోసం 8,199 క్యూసెక్కులు వినియోగిస్తున్నారు. డ్యాం నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 8.184 టీఎంసీలు నిల్వ ఉన్నది. నెట్టెంపాడు లిఫ్ట్ కు 750, భీమా లిఫ్ట్-1కు 1300, కోయిల్ సాగర్ లిఫ్టుకు630, కుడి, ఎడమ, సమాంతర కాలువకు నీటిని వదులుతున్నారు. దీంతో ప్రాజెక్టు నుంచి మొత్తంగా 46,912 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదైంది.

## రూ. 65 వేల విలువైన వస్తువులను బాధితుడికి అప్పగించిన మల్దకల్ పోలీసులు

**మల్దకల్,ఆగస్టు10(నమస్తే ఉదయం)**



గత నెల 11న మంగంపేట గ్రామానికి చెందిన గవర్నమెంట్ లైసెన్స్ సర్వేయర్ కురువ వెన్నయ్య బైక్‌పై గద్వాల వెళుతుండగా అమరవాయి - బూడిదపాడు గ్రామాల మధ్య అతని బ్యాగు పడిపోయింది. అందులో 15వేల విలువైన వివో ఫోన్, 50 వేల విలువైన సర్వే మిషన్ ఉన్నాయి.బాధితుడి ఫిర్యాదు మేరకు మల్దకల్ ఎస్సై శ్రీహరి ఆదేశాలతో కానిస్టేబుల్ విజయరాజు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా దర్యాప్తు చేసి వాటిని రికవరీ చేశారు. ఈ రోజు 65 వేల విలువైన వస్తువులను ఎస్సై శ్రీహరి చేతుల మీదుగా బాధితుడికి అప్పగించారు. వేగంగా స్పందించి వస్తువులను అందించిన పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు.


## ఈ నెల 12న పెద్ద చింత రేవులలో భీమన అమావాస్య ప్రత్యేక పూజలు

**ఉత్తరాది మఠం పీఠాధిపతులచే ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు, రామాయణ ప్రవచనాలు...**

**స్వామిని దర్శించుకున్న ప్రతి భక్తునికి అన్న ప్రసాద పంపిణీ ఏర్పాటు...**

**ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్య చక్రవర్తి కేశవాచార్యులు..**

**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు10(నమస్తే ఉదయం)**



జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 18వ శతాబ్దం నాటి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము లో ఈ నెల 12న బుధవారం ప్రత్యేకంగా భీమన (అత్తి) అమావాస్య ప్రత్యేక పూజలు , ప్రత్యేక హోమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు. బుధవారం అమావాస్య పురస్కరించుకొని బ్రహ్మ ముహూర్తంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం,విశేష సుగంధ ద్రవ్యాలతో అభిషేక పూజలు, పుష్పాలంకరణ, తమలపాత్ర ఆకు పూజలు,అష్టోత్తర నామావళి పూజలు,అర్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాది మఠం పీఠాధిపతులు ఉడిపి,పాలిమార్ పీఠాధిపతులు శ్రీ 1008 విద్యాదీశ తీర్థ శ్రీపాదుల వారు, శ్రీ 1008 విద్యా రాజేశ్వర తీర్థ శ్రీపాదుల వారు తెల్లవారుజామున ఆరు గంటలకు ఆంజనేయ స్వామి వారికి కృష్ణానది దండోదక స్నానం,సంస్థాన ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.9 గంటలకు తులసి పూజ, అర్చనలు,ఆకులు ఉన్నట్లు తెలిపారు.10.30 గంటల నుండి రామాయణ ప్రవచన కార్యక్రమం ఉన్నట్లు తెలిపారు.ఆలయంలో పవమాన హోమం,నవగ్రహ హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు హోమ, ఇతర పూజలలో భక్తులు పాల్గొనుటకు 94408 07109, 9959251123, 9449934567, 9440770020 సెల్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్న ప్రతి భక్తునికి పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి అన్నప్రసాద కమిటీ వారిచే అన్న ప్రసాదం,నీటి వసతి, అల్పాహారం 3పూటలు ఉదయము,మధ్యాహ్నం,రాత్రి వరకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలోనీ భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో ఘన సన్మానాలు

**కంచి మహేందర్ ఆధ్వర్యంలో వైభవంగా కార్యక్రమాలు**

**భక్తులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులు**

**కూకట్ పల్లి, ఆగస్ట్ 10 (నమస్తే ఉదయం)**



ఆషాఢ మాసం బోనాల పండుగను పురస్కరించుకుని ఫతేనగర్‌లోని పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్--మల్కాజ్‌గిరి పట్టణ జిల్లా అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి, శంకర్ యాదవ్, వడ్డేపల్లి రాజేశ్వర్ తదితరులు పోచమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కాంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రముఖులను ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాయకులు ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలిసి బోనాల వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తులతో పండుగ సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలు సమర్పించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాలు, భక్తుల సందడి, మంగళ వాయిద్యాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. కాంచి మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమం, బోనాల వేడుకలు భక్తులను, స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## జోగులాంబ గద్వాల జిల్లా ప్రవేట్ పాఠశాలల అధ్యక్షుడిగా బాబు నాయుడు

**రెండోసారి ఎన్నికైన శ్రీ శారద విద్యాసంస్థల వ్యవస్థాపకుడు బాబు నాయుడు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు10(నమస్తే ఉదయం)**



గద్వాల జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా బాబు నాయుడు ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతి విద్యా మందిరం ప్రైవేట్ స్కూల్ వ్యవస్థాపకుల సమావేశంలో బాబు నాయుడు ను రెండోసారి ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బాబు నాయుడు నాయకత్వంలో ప్రైవేట్ పాఠశాలల అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ పురోగతికి మరింత కృషి జరగాలని కోరుకుంటూ... మీకు మరిన్ని విజయాలు, ఉన్నత పదవులు వరించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.